విజయవాడ వార్త

## నెమలి వేణుగోపాలస్వామి దేవస్థానంలో రథసప్తమి వేడుకలు



**గంపలగూడెం, జనవరి 25, ప్రభాత వార్త:** గంపలగూడెం మండలం, నెమలి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వేణుగోపాల స్వామివారి దేవస్థానములో రథసప్తమి, శ్రీ స్వామివారి విగ్రహ ప్రతిష్ట వార్షికోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి విశేష అభిషేకాలు, సహస్రనామార్చన, ప్రత్యేక పూజలు, శ్రీ గోపాల లక్ష్మీ సుదర్శన హోమము, సూర్యనారాయణ మహా మంత్ర హోమం నిర్వహించారు. స్వామివారి మహార్నివేదన అనంతరం భక్తులకు తీర్థప్రసాదములు వినియోగం జరిగింది. ఈ కార్యక్రమములో దేవాలయ సహాయ కమిషనర్, మరియు కార్యనిర్వాహణాధికారి శ్రీమతి ఎన్ సంధ్య, దేవాలయ చైర్మన్ శ్రీమతి కావూరి శశిరేఖ, ధర్మకర్తల మండల సభ్యులు శ్రీ కొండపల్లి కొండలరావు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

## నేడు నగరంలోని కబేళాకు సెలవు

### -చికెన్,మటన్,చేపల మార్కెట్ల బంద్

**విజయవాడ కార్పొరేషన్,జనవరి 25,ప్రభాతవార్త :** గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఇన్‌ఛార్జి కమీషనర్ డాక్టర్ డి.చంద్రశేఖర్ ఉత్తర్వుల మేరకు నేడు నగరంలోని కబేళాకు సెలవు అని చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె.అర్జునరావు పేర్కొన్నారు. ఆదివారం రాత్రి నుండి కబేళాలో ఎటువంటి జంతువులను వధించడానికి అనుమతి లేదని, నగరంలో ఉన్న అన్ని చికెన్ షాపులు,మటన్ షాపులు,చేపల మార్కెట్లన్నీ కూడ తెరవడానికి అనుమతి లేదని,ఎవరైనా అనుమతి లేకుండా జీవాలను వధించినా,షాపులను తెరిచి యుంచినా,మటన్,చికెన్,చేపలను అమ్మినా,చట్ట ప్రకారం వారిపై చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. కావున మటన్,చికెన్,చేపలు హోల్‌సేల్,రిటైల్ వ్యాపారస్థులు అన్ని షాపులు మూసి వేయాలని ఆయన ఆదేశించారు.

# జైలులో జోగికి మతి భ్రమించింది

### కృష్ణాజిల్లా తెదేపా అధ్యక్షులు వీరంకి గురుమూర్తి

**కంకిపాడు జనవరి25,ప్రభాతవార్త :** కల్తీమద్యం కేసులో జైలుకువెళ్ళి వచ్చి పిచ్చెక్కినట్లు జోగిరమేష్ మాట్లాడుతున్నారని కృష్ణాజిల్లా టిడిపి అధ్యక్షులు వీరంకి గురుమూర్తి మండిపడ్డారు.పెనమలూరు నియోజకవర్గం తాడిగడప మున్సిపాలిటీ పోరంకి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం



ఏర్పాటుచేసిన విలేకురుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కల్తీమద్యం అమ్మి తప్పుచేసి దొరికింది మీరైతే ముఖ్యమంత్రి చంద్రబాబు,లోకేష్‌బాబు ఎందుకు ప్రమాణం చేస్తారంటూ ప్రశ్నించారు.శిక్షపడినవారికి జైల్లో రాచమర్యాదలు ఉండవని గతంలో మీరు మాట్లాడినవే ఇప్పుడు విద్దూరంగా నేను జైల్లో దోమతెరలు అడగలేదు జైలు తిప్పారు అటు ఇటు మార్చారు అని మాట్లాడుతున్నావు.గతంలో ఉత్తరాంధ్ర ముద్దుబిడ్డ అచ్చంనాయుడు ఫైల్స్ ఆపరేషన్ చేయించుకొని ఉంటే ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా శ్రీకాకుళంలో ఎక్కించుకొని విజయవాడ వరకు మీరు తీసుకువెళ్ళిన రోజులు గుర్తులేవ అని ఎద్దేవా చేసారు.అణ్యం పుణ్యం తెలియని కొల్లిరవీంద్రని 53 రోజులు జైల్లో పెట్టలేదా గత ప్రభుత్వంలో బీసీల మీద దాడులు జరిగితే నోరెందుకు మెదపలేదని ఆవేదన వ్యక్తం చేసారు.మీరు చేసిన పాపాలు ఒక్కొక్కటి బయటకు వస్తున్నాయి దేవుడు ఉన్నాడు శిక్షిస్తాడు అంటున్నారుగా అదే జరుగుతంది అన్నారు.మరో మాజీమంత్రి పేర్నినాని దెయ్యాలు వేదాలు వల్లించినట్లు మాట్లాడుతున్నారు.బియ్యం దొంగతనం చేసేవాళ్ళు, భూములు కబ్జాలు చేసేవాళ్ళుకూడా మాట్లాడుతున్నారా అంటూ అసహనం వ్యక్తం చేసారు.ఈ సమావేశంలో అగ్నికుల క్షత్రియ డైరెక్టర్ పీత గోపీచంద్,గౌడ్‌కార్పొరేషన్ డైరెక్టర్ శివరాంప్రసాద్,సాగర్ కార్పొరేషన్ డైరెక్టర్ వీరస్వామి,బి.సి.సెల్ నాయకుడు సంగెపు రంగారావు,మండలపార్టీ అధ్యక్షులు కోయ ఆనందప్రసాద్, మున్సిపాలిటీ అధ్యక్షులు అనుమోలు ప్రభాకరరావు, తుమ్మలపల్లి హరికృష్ణ,సుచరిత, దండమూడి సాయిసుధ కూటమి నేతలు పాల్గొన్నారు.

## వృద్ధుల ఆశ్రమం కాదు పెద్దల ఆశ్రమం

పెనమలూరు జనవరి25,ప్రభాతవార్త : వృద్దుల ఆశ్రమం అనే పదానికి నేను వ్యతిరేకం వీటిని పెద్దల ఆశ్రమం అనడం సమంజసం అని మాజీ ఉపరాష్ట్రపతి



ముప్పవరపు వెంకయ్యనాయుడు తెలిపారు. ఆదివారం కానూరు వృద్దుల ఆశ్రమంలో పెద్దల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని పెద్దలతో కలసి అల్పాహారం సేవించి, వారి యోగక్షేమాలు అడిగి కాసేపు ముచ్చటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచితపథకాలకు తాను వ్యతిరేకమని అన్నారు.ప్రపంచంలో భారతీయ కుటుంబ వ్యవస్థకు మంచి గౌరవం గుర్తింపు ఉందని దురదృష్టవశాత్తు ఈ రోజుల్లో భారతీయ కుటుంబ వ్యవస్థ బలహీనపడుతుందని ఆవేదన వ్యక్తం చేసారు.ఉమ్మడి కుటుంబంలో పెరిగిన నాకు వాటి విలువ, బంధాలు బాగా తెలుసునని తన చిన్ననాటి మధురస్మృతులను జ్ఞాపకం చేసుకున్నారు. వృద్దులను ఆశ్రమాల్లో పెట్టడం మంచిదికాదని తల్లిదండ్రులను పోషించి వారితో కలసి జీవించే బాధ్యత కన్నబిడ్డలదేనని మనలను ఇంతవారిని చేసిన తల్లిదండ్రులను చూసుకోలేని వాళ్ళ జీవితాలకు అర్థం లేదని హెచ్చరించారు.ఉమ్మడి కుటుంబవ్యవస్థ మళ్ళీరావాలనేది నా ఆకాంక్షఅని తెలిపారు.

### రథసప్తమి సందర్భంగా టిటిడి ఆధ్వర్యంలో

## స్వామి వారి ఊరేగింపు

**విజయవాడ కార్పొరేషన్,జనవరి 25,ప్రభాతవార్త :** పున్నమితోట లోని టిటిడిలో ఆదివారం రథసప్తమి సందర్భంగా ఉదయం 6.30కు 'తిరుచ్చి వాహనంపై'స్వామి వారిని ఆలయం చుట్టూ వృత్తాకారంలో ఊరేగింపును



నిర్వహించారు. ఈ ఊరేగింపులో ఆలయ సూపరింటెండెంట్ మల్లిఖార్జునరావు,ఆలయ ఇనస్పెక్టర్ రమాదేవి, రోహిత్, ఆలయ అర్చకులు మురళి,శశి,ఆనంద్ ,హేమంత్, భక్తులు పడవల ఏడుకొండలు,విజయకుమార్, వేణు, ప్రసాద్‌రెడ్డి, సుబ్రహ్మణ్యం,నారాయణరావు,వెంకటేశ్వరరావు,సీతారామయ్య,ప్రసాద్,శంకర్ రాజు,మహిళా భక్తులు శివశ్రీ, తులసి, రాజేశ్వరి,కిట్టు,మురళి దంపతులు,సూర్యప్రకాష్ దంపతులు పాల్గొన్నారు.

# ఓటు వజ్రాయుధం



**గంపలగూడెం, జనవరి 25, ప్రభాత వార్త:** ప్రజాస్వామ్య దేశంలో సమర్థులైన నాయకుల్ని ఎన్నుకోవడానికి ఓటు వజ్రాయుధమని గంపలగూడెం తహసీల్దార్ రాజకుమారి అన్నారు. ఆదివారం స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్లో జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటు నమోదు చేయించుకోవాలన్నారు. సీనియర్ ఓటర్లను సన్మానించారు. ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పిస్తూ పట్టణంలో ప్లకార్డులతో ప్రదర్శన జరిపారు. అనంతరం మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ డీటీ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ వీరభద్రరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక రద్దు

**విజయవాడ కార్పొరేషన్,జనవరి 25,ప్రభాతవార్త:** ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను గణతంత్ర దినోత్సవం సందర్భంగా నేడు కార్పొరేషన్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించనున్నందున కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంతో పాటు జోనల్ కార్యాలయాల్లో కూడ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను నిర్వహించడం లేదని నగరపాలక సంస్థ ఇన్చార్జి కమీషనర్ డాక్టర్ డి.చంద్రశేఖర్ పేర్కొన్నారు.

## మెట్టగుట్టలో వైభవంగా రథసప్తమి వేడుకలు



గంపలగూడెం, జనవరి 25, ప్రభాతవార్త:గంపలగూడెం మండలం మిట్టగుట్టలోని శ్రీ శేషాచల శ్రీనివాస స్వామి ఆలయంలో రథసప్తమి వేడుక ఆదివారం వైభవంగా జరిగింది. అర్చకులు శ్యామసుందర శ్రీనివాసచార్యులు శ్రీదేవి, భూదేవి, సమేత శ్రీనివాస స్వామి ఉత్సవ విగ్రహాలను సూర్యప్రభ వాహనంపై ఆసీనులను చేసి, పూలు, పూలదండలతో విశేషంగా అలంకరించి, పూజలు జరిపారు. భక్తులకు సూర్యో ప్రాసనలు, వాటి విశిష్టతను వివరించారు. సూర్య భగవానుని ప్రార్థించడం వలన కలిగే ఆరోగ్య విషయాలు తెలిపారు. ఆలయ చైర్మన్ పంది వెంకటరావు, కమిటీ సభ్యులు ఎన్ శ్రీనివాసరావు, వీ కృష్ణారెడ్డి, ఆర్ వెంకట సుబ్బారావు, బీ కృష్ణ భక్తులు పాల్గొన్నారు.

## రిజిస్ట్రేషన్ విలువల పెంపుపై అభ్యంతరాల స్వీకరణ

**విజయవాడ తూర్పు, జనవరి 24 (ప్రభాతవార్త) :** రిజిస్ట్రేషన్ మరియు స్టాంపుల శాఖ ఆధ్వర్యంలో నూతనంగా ప్రతిపాదించిన మార్కెట్ విలువల పెంపుపై అభ్యంతరాలు, సూచనలు స్వీకరించనున్నట్లు ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతిపాదిత పెంపు, మార్గదర్శక విలువలను సంబంధిత సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల నోటిసు బోర్డులపై మరియు శాఖ అధికారిక వెబ్‌సైట్ లో ప్రజల పరిశీలనార్థం ఏర్పాటు చేసినట్లు జాయింట్ కలెక్టర్ తెలిపారు. ప్రతిపాదిత మార్కెట్ విలువ మార్గదర్శక విలువలపై ప్రజల నుండి ఏవైనా అభ్యంతరాలు / సూచనలు ఉంటే ఈ నెల 29వ తేదీలోగా వ్రాతపూర్వకంగా సంబంధిత సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో సమర్పించవచ్చుని సూచించారు. ప్రజల నుండి అందిన అభ్యంతరాలు / సూచనలు ఏవైనా ఉన్నచో, వాటిని తేది: 30012026 న నిర్వహించబడనున్న కమిటీ సమావేశంలో పరిశీలించి, తగిన నిర్ణయాలు తీసుకోబడును. అనంతరం తేది: 31012026 న మార్కెట్ విలువ మార్గదర్శక విలువలకు తుది ఆమోదం ఇవ్వబడును. రిజిస్ట్రేషన్ విలువల పెంపు ఫిబ్రవరి 1వ తేదీ నుండి అమలులోకి వస్తుందని జాయింట్ కలెక్టర్ తెలిపారు. సంబంధిత భూ యజమానులు, సాధారణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, తమ అభ్యంతరాలు లేదా సూచనలు గడువులోగా సమర్పించాలని కోరారు.

## ఐద్వా పతాకావిష్కరణ

**తిరువూరు, జనవరి 25, ప్రభాతవార్త :** తిరువూరు అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆలిండియా 14వ మహాసభలు హైదరాబాద్‌లో జరుతున్న సందర్భంగా స్థానిక సుందరయ్య కాలనీలో ఐద్వా రాష్ట్ర నాయకురాలు ఎస్ కుమారి జండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో మహిళలపై జరుగుతున్న దాడులు, హత్యలు, అత్యాచారాలు రోజు రోజుకు పెరుగుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలపై జరుగుతున్న ఆకృత్యాలను అరిక ట్టడంలో పూర్తిగా విఫలమయ్యాయని కుమారి అవేదన వ్యక్తం చేశారు. నేటి యువత మద్యం డ్రగ్స్ మత్తులో తూలుతున్న ప్రభుత్వాలు పట్టించుకున్న దాఖలాలు లేవని ఆరోపించారు. యువత గంజాయి మత్తులో అరాచకాలు చేస్తూ తల్లిదండ్రులకు, సమాజానికి



తలనొప్పిగా మారిందని కుమారి పేర్కొన్నారు. మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టడంతో పాటు గంజాయి, డ్రగ్స్‌ను కూడా కట్టడి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నేతలు షేక్ జాన్ బీ, మేడిది లక్ష్మి, మోటకట్ల లక్ష్మి, రెబ్బు నాగమణి, కమురూన్ తదితరులు పాల్గొన్నారు.

### గడ్డి కృష్ణారెడ్డికు సామాజిక సేవలో ప్రతిభకు గుర్తింపుగా

# అవార్డుకు ఎంపిక

**ఎ కొండూరు, జనవరి 25, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ సీనియర్ లీడర్ ఎన్టీఆర్ జిల్లా ఎ కొండూరు మండల టిడిపి మాజీ అధ్యక్షుడు గడ్డి కృష్ణారెడ్డి ప్రజలకు చేసిన సామాజిక సేవలో ప్రతిభకు మార్గదర్శకత్వానికి గుర్తింపుగా ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ ఉత్తమ మార్గదర్శి అవార్డుకు ఎంపిక చేశారు. ఈ నెల 26న సోమవారం విజయవాడలో జరిగే రిపబ్లిక్ డే వేడుకల్లో ఈ అరుదైన అవార్డును గడ్డి కృష్ణారెడ్డికి అందచేస్తారు. సామాజిక సేవలో వారు కనబర్చిన చొరవ మార్గదర్శకత్వానికి గుర్తింపుగా ఈ అరుదైన అవార్డు గౌరవం కృష్ణారెడ్డికి దక్కడం వారి స్వగ్రామం రామచంద్రాపురం గ్రామ ప్రజలు, తిరువూరు నియోజకవర్గం తిరువూరు, ఎ కొండూరు, గంపలగూడెం విసన్నపేట మండలాల ప్రజలు సామాజిక సేవా కార్యకర్తలు రచయితలు కవులు కళాకారులు మేధావులు జర్నలిస్టులు వివిధ రాజకీయ పార్టీల శ్రేనులు నాయకులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత గడ్డి కృష్ణారెడ్డి ఆదివారం మీడియాతో మాట్లాడుతూ ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ ఈ అరుదైన అవార్డుకు ఎంపిక చేయడం



పట్ల గడ్డి కృష్ణారెడ్డి, రోజారాణి దంపతులు, కృష్ణారెడ్డి మాతృమూర్తి గడ్డి రామతులశమ్మలు కృతజ్ఞతలు తెలిపారు.

## విజయవాడ రూరల్‌లో అంగన్ వాడి కార్యకర్తలు, ఆయా పోస్టుల భర్తీకు దరఖాస్తుల స్వీకరణ

**విజయవాడ తూర్పు,జనవరి 24,(ప్రభాతవార్త) :** యన్.టి.ఆర్ జిల్లా విజయవాడ, విజయవాడ రూరల్ పరిధిలోని అంగన్ వాడి కేంద్రాలలో అంగన్వాడి కార్యకర్తలు, ఆయా పోస్టుల భర్తీకి దరఖాస్తులను స్వీకరిస్తునట్లు ప్రాజెక్టు డైరెక్టర్ భానుమతి ప్రకటనలో తెలిపారు. విజయవాడ పరిధిలోని అంగన్ వాడి కార్యకర్త పోస్టుకు 8 వ డివిజన్ లోని ఇజ్రాయిల్ పేట2 ఎస్సీ 2 కేటగిరి, షాబాద్ ఒసి కేటగిరి, గొల్లపూడి8 ఎస్సీ 2 కేటగిరి, గొల్లపూడి16 బిసిఎ కేటగిరి, గొల్లపూడి17 ఒసి కేటగిరి, గొల్లపూడి 18 బిసిని కేటగిరి, జక్కంపూడి2 శీగి కేటగిరి, నున్న 8 ఒసి కేటగిరి, పి నైనవరం1 నందు ఎస్సీ 3 కేటగిరి, అంబాపురం3 ఒసి కేటగిరి, పాతపాడు మంగళాపురం2 ఒసి కేటగిరి, రామవరప్పాడు3 ఒసి కేటగిరి, ప్రసాదంపాడు 8 బిసిది కేటగిరి, నిడమానూరు8 ఎస్సీ 2 కేటగిరి, విజయవాడ నగరంలో 2వ డివిజన్ గుణదల 4 బిసిది కేటగిరి, 3వ డివిజన్ ఆటో నగర్ బిసిబి కేటగిరి, 4వ డివిజన్ వరలక్ష్మినగర్ ఒసి కేటగిరి, 5వ డివిజన్ క్రీస్తురాజపురం1 ఒసి కేటగిరి, 5వ డివిజన్ క్రీస్తురాజపురం2 ఎస్సీ 3 కేటగిరిలో, 7వ డివిజన్ మొఘల్ రాజపురం5 బిసిఎ కేటగిరి, 7వ డివిజన్ మొఘల్ రాజపురం6 బిసిబి కేటగిరి, 14వ డివిజన్ అంబేద్కర్ నగర్ ఒసి కేటగిరి, 15వ డివిజన్ రామలింగేశ్వర నగర్4 ఒసి కేటగిరి, 16వ డివిజన్ మధుసూదన నగర్ ఒసి కేటగిరి, 16వ డివిజన్ బాలాజీ నగర్2 ఒసిఇడబ్ల్యుఎస్ కేటగిరి, 16వ డివిజన్ బాలాజీ నగర్3 ఒసి కేటగిరి, 17వ డివిజన్ రాణిగారితోట1 ఒసి కేటగిరి, 18వ డివిజన్ రాణిగారితోట4 బిసిఎ కేటగిరి, 19వ డివిజన్ భవానిపురం1 బిసిని కేటగిరి, 19వ డివిజన్ భవానిపురం3 నందు బిసిని కేటగిరి, 20వ డివిజన్ గౌతమీనగర్ ఒసి కేటగిరి, 20వ డివిజన్ కరకట్ట 1 బిసిదీ కేటగిరి అంగన్ వాడి సహాయకురాళ్ల పోస్టులను భర్తీ చేసేందుకు ప్రభుత్వం నుండి అనుమతి మంజూరు చేశారు.యస్.సి. కులము గ్రూప్1లో బావూరి, చచాటి, చందాల, దందాసి, డోమ్, దొమ్మర, పైడి, పానో, ఘాసి, హడ్డి, రెల్లి చాచండి, గోడగాలి, గొడగుల, మెహర్, పాకి, మొటి, తోటి, పమిడి, రెల్లి, సాపు వారు, యస్.సి. కులము గ్రూప్2లో అరుంధతీయ, బైండ్ల, చమర్, మోచి, ముచ్చి, చమర్‌రవిదాస్, చమర్‌రోహిదాస్, చంభర్, డక్కల్, డక్కల్వార్, ధోర్, గోదారి, గోసంగి, జగ్గలి, జంబువులు, కొలుపులవాండ్లు, పంబాడ, పంబండ, పంబల, మాదిగ, మాదిగ దాసు, మట్టిన్, మాంగ్, మాంగ్ గరోడి, మాతంగి, సమాగర, సింధోల్లు, చిందోల్లు వారు, యస్.సి. కులము గ్రూప్3లో ఆది ద్రవిడ, అనముక్, అరే మాల, అర్వా మాల, బారికి, బైగారి, బైగారా, చలవాడి, ఎల్లమాలవారు, ఎల్లమ్మలవాండ్లు, హెలెయ హెలెయ దాసరి, మాదాసి కురువ, మాదారి కురువ, మహర్, మాల, మాల అయవారు, మాల దాసరి, మాలా దాసు, మాలా హన్నాయి, మాలజంగం, మాల మస్తీ, మాలా సేల్, నెట్కాని, మాల సన్యాసి, మన్నే, ముండల, సాంబన్, యటల, వళ్ళువన్, ఆది ఆంధ్ర, మాష్టి, మిత అయ్యాళ్వార్, పంచమ, పరియా వారు అర్హులు.అంగన్ వాడి అంగన్వాడి కేంద్రాలలో అంగన్ వాడి కార్యకర్త మరియుఅంగన్ వాడి అంగన్వాడి సహాయకురాళ్ల పోస్టులకు ది. 01.07.2026 తేదీ నాటికి 21 సంవత్సరములు నిండి 35 సంవత్సరములలోపు వయస్సు కలిగి 10వ తరగతి ఉత్తీర్ణత పొందిన స్థానికంగా వివాహితురాలై ఉండవలెను. అర్హత గల అభ్యర్థినులు అంగన్వాడి కార్యకర్త, మినీ అంగన్వాడి కార్యకర్త, ఆయా పోస్టుల కొరకు ఎస్.సి., ఎస్.టి మరియు బి.సి. అభ్యర్థినులు కుల ధృవీకరణ పత్రములు, ఓ.సి. అభ్యర్థులు ఇడబ్ల్యుఎస్ (ఆర్థికంగా బలహీన వర్గం) పత్రము, నివాస ధృవీకరణ పత్రాలు, ఆధార్, రేషన్ కార్డులను దరఖాస్తు ఫారంతో పాస్ పోర్ట్ సైజు ఫోటో జత చేసి తేది. 05.02.2026 సాయంత్రం 5 గంటల లోపు కానూరులోని గల సి.డి.పి.ఓ, విజయవాడ రూరల్ కార్యాలయంలో వ్యక్తిగతముగా అందజేయాలని సి.డి.పి.ఓ పి. భానుమతి ఒక ప్రకటనలో తెలిపారు

## ఉపాధి హామీ పాత చట్టం రద్దు పేద కూలీల పొట్ట కొట్టడానికే : సిపిఎం పార్టీ విమర్శ

**ఎ కొండూరు, జనవరి 25, ప్రభాతవార్త :** కేంద్రంలో ఎన్‌డిఎ ప్రభుత్వం ఎంఎన్ఆర్ఈజిఎస్ పథకాన్ని రద్దు చేసి దాని స్థానంలో కొత్తగా విబిజి రామ్ పథకాన్ని ప్రవేశపెట్టడం పేద ప్రజల పొట్ట కొట్టడానికి పన్నాగంలో భాగమని



ఈ కొత్త చట్టాన్ని వెంటనే రద్దు చేసి పాత చట్టాన్ని కొనసాగించి పేదలను ఆదుకోవాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జిల్లా ఎ కొండూరు మండలం చీమలపాడులో ఆదివారం కరపత్రాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పానెం ఆనందరావు మాట్లాడుతూ కేంద్రంలో ఎన్‌డిఎ ప్రభుత్వానికి కార్పొరేట్ శక్తులపై ఉన్న ప్రేమ ఉపాది హామీ పథకం కూలీలపై లేదని, ఈ నూతన చట్టం కాకులను కొట్టి గద్దలకు వేసినట్లుగా ఉందని ఆనందరావు విమర్శించారు. పాత చట్టాన్ని కొనసాగించి 90శాతం నిధులు కేంద్రం భరించాలని రూ.2.50వేల కోట్లు ఉపాధి హామీ పథకానికి కేటాయించాలని కూలీలు కోరిన సమయంలో పని చూపించాలని పానెం ఆనందరావు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ చీమలపాడు శాఖ కార్యదర్శి సోమ ఆనందరావు, పి గోపి, కల్పన, ఎలిజబెత్ రాణి, ఎం.సుధాకర్, ఇర్రి సౌదామిని తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన గుంటూరు కలెక్టర్

**గుంటూరు వెస్ట్,జనవరి25, ప్రభాతవార్త :** గుంటూరులో జిల్లా స్థాయిలో నిర్వహించనున్న గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లను జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవతో కలిసి జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్



అన్సారియా ఆదివారం పరిశీలించారు. ఏర్పాట్లు పక్కాగా చేయాలని ఆదేశించారు. జిల్లా స్థాయి వేడుకలు గుంటూరులో పోలీసు పెరేడ్ గ్రౌండ్ లో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ చెప్పారు. ఉదయం 11.30 గంటలకు వేడుకలు ప్రారంభం అవుతుందని తెలిపారు. జెండా వందనం, జిల్లా కలెక్టర్ ప్రసంగం, సాంస్కృతిక కార్యక్రమాలు, ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాల బహుకరణ ఉంటుంది. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస రావు, అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి యు. చెన్నయ్య, తహసిల్దార్ వెంకటేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.

## డిఎక్స్ఓమార్క్ ధృవీకరణతో మోటారోలా

**విజయవాడ, జనవరి 25, ప్రభాతవార్త :** డిఎక్స్ఓమార్క్ ద్వారా ధృవీకరించబడి, ప్రపంచంలోని అత్యుత్తమ కెమెరాలలో ఒకటైన మోటారోలా సిగ్నేచర్‌తో భారత్‌లో ఫ్లాగ్‌షిప్ విభాగాన్ని ఉన్నతీకరిస్తున్న మోటారోలా ఏఐతో భారతదేశపు మొట్టమొదటి 24 ఇంటూ 7 ప్రివిలేజ్ సేవలతో సిగ్నేచర్ క్లబ్ 50ఎంపి సోనీ లితియా 828 ప్రధాన కెమెరా ఏఐ మ్యాజిక్ ఎడిటర్, ఏఐ మ్యాజిక్ ఎరేజర్, ఏఐ ఫోటో అన్‌బ్లర్, ఫోటో టు వీడియో, సినిమాటిక్ ఫోటోస్ వంటి ఏఐ సాధనాలు క్యాప్చర్ తర్వాత శక్తివంతమైన ఎడిటింగ్, ఆర్గనైజేషన్, స్టోరీ టెల్లింగ్‌కు వీలు కల్పిస్తాయి.

## కర్పూరీ ఠాకూర్ ఆశయ సాధనకు కృషిచేద్దాం : కేశన శంకరరావు

తాడేపల్లి,జనవరి 25,ప్రభాతవార్త : ప్రముఖ సోషలిస్టు,పేదలు-బడుగుల ఆశాజ్యోతి జన్ నాయక్ "భారతరత్న కర్పూరీ ఠాకూర్" జాతీయ రాజకీయాల్లో మేరునగ ధీరుడంటూ,ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకరరావు కొనియాడారు.ఆదివారం కర్పూరీ ఠాకూర్ జయంతి వేడుకలను మంగళగిరి రాష్ట్ర కార్యాలయంలో పలువురు బిసి నాయకులతో కలసి ఠాకూర్ చిత్రపటానికి పూలమాలలు వేసి మిఠాయిలు పంచుకుంటూ ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేశన శంకరరావు మాట్లాడుతూ 1924జనవరి 24న బీహార్‌లోని సమస్తిపూర్ జిల్లా ఫితౌజీ గ్రామంలో ఒక నిరుపేద నాయి బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారన్నారు. 1952నుండి గాంధీ-లోహియా-జయప్రకాష్ నారాయణ్‌ల భావజాలంతో ప్రభావితుడై,సోషలిస్టు ఉద్యమంలో కూడా చురుగ్గా పాల్గొన్నారన్నారు .బీహార్ సీఎంగా పనిచేసి,సొంతిల్లు కూడా లేని నిరాడంబర వ్యక్తిగా-- అవినీతి రహిత నాయకునిగా ప్రసిద్ధి చెందారన్నారు.పేదల కోసం, అట్టడుగు వర్గాల ప్రజల కోసం తన జీవితాన్ని



అంకితం చేసిన గొప్ప నాయకుడిగా కర్పూరీ ఠాకూర్ చరిత్ర పుటల్లో నిలిచిపోయారన్నారు.ఆయన సేవల్ని గుర్తించిన భారత ప్రభుత్వం 2024లో దేశ అత్యున్నత పౌర పురస్కారమైన "భారతరత్న" ప్రకటించింది.ఆయన ఆశయాలు,లక్ష్యాల సాధన కోసం బిసి నాయకులు, కార్యకర్తలతోపాటు ప్రజలందరూ కృషిచేయాలని శంకరరావు పిలుపునిచ్చారు.ఈ జయంతి వేడుకల్లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వరరావు,రాష్ట్ర అధికార ప్రతినిధి బాదుగున్నల శ్రీనివాస్,రాష్ట్ర యువజన అధ్యక్షులు పారేపల్లి మహేష్,రాష్ట్ర నాయకులు మేకా వేంకటేశ్వరరావు,రాజమండ్రి నగర అధ్యక్షులు బిల్డర్ చిన్న,నగర నాయకులు శంకర్,మంగళగిరి పట్టణ అధ్యక్షులు జొన్నాదుల వెంకటకృష్ణ,పట్టణ ప్రధాన కార్యదర్శి మర్రివాడ రాజశేఖర్,పట్టణ మహిళా అధ్యక్షురాలు జయలక్ష్మీ,ధనుంజయ్,తిరువీధుల కిరణ్,ఉడతా శ్రీనివాస్,దానా గౌడ్ పలువురు బిసి నాయకులు పాల్గొని భారతరత్న కర్పూరీ ఠాకూర్ కు ఘనంగా నివాళులర్పించారు.

## 43ఏళ్ల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**తిరువూరు, జనవరి 25, ప్రభాతవార్త :** తిరువూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ 1981-1983 బ్యాచ్ విద్యార్థులు దాదాపు 43 ఏళ్ల తర్వాత తమ స్నేహితులందరిని ఒకచోట కలుసుకుని చిన్న నాటి జ్ఞాపకాలను నెమరేసుకుంటూ సందడిగా మురిసిపోయారు. ఒకరిని ఒకరు ఆప్యాయంగా పలకరించుకుని చిన్ననాటి మధుర క్షణాలను గుర్తు చేసుకుని జీవితంలో జరిగిన అనుభవాలను పంచుకున్నారు. విద్యార్థి దశలో గురువులతో మెలిగిన సందర్భాలను తెలియజేస్తూ ఆనందం వ్యక్తం చేశారు.



## నలుగురు పేకాట రాయుళ్ళు అరెస్టు

**కాకుమాను ,జనవరి 25,ప్రభాతవార్త :** మండల పరిధి చిన్నలింగాయపాలెం గ్రామంలో పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు ఎస్ ఐ పృద్వి ఏకనాథ్ ఆదివారం తెలిపారు. వారి వద్ద నుండి 11,750/రూపాయలు నగదు, మూడు సెల్ఫోన్లు, రెండు బైకులను స్వాదీనం చేసుకున్నారు.నిందితులను త్వరలో కోర్టుకు హాజరు పరుస్తామని ఎస్ఐ పేర్కొన్నారు.

# తెలుగు భాషా పండితులుగా తీర్చిదిద్దిన ఘనత సంస్కృత కళాశాలదే

**-విశ్రాంత ప్రధానాచార్యులు డాక్టర్ వేదాల వెంకట సీతారామాచార్యులు**
**-ఘనంగా సాగిన పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం**
**-పూర్వ విద్యార్థిని రచించిన మాగాణం పుస్తకావిష్కరణ**

పొన్నూరు, జనవరి 25,ప్రభాతవార్త: రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో మంది తెలుగు భాషా పండితులను అందించిన ఘనత శ్రీ భావనారాయణస్వామి సంస్కృత కళాశాలకే దక్కుతుందని విశ్రాంత ప్రధానాచార్యులు డాక్టర్ వేదాల వెంకట సీతారామాచార్యులు అన్నారు. స్థానిక శ్రీ సాక్షి భావనారాయణస్వామి దేవాలయ ఆవరణలో సంస్కృత కళాశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న విశ్రాంత ప్రధానాచార్యులు డాక్టర్ వేదాల వెంకట సీతారామాచార్యులు మాట్లాడుతూ పరేశాయ నమస్తుభ్యం.....పరానందాయేతనమ: అనే కళాశాల ప్రార్థనను ఒకసారి గుర్తు చేశారు. భావదేవుని చెంత విద్యనభ్యసించిన ఎంతో మంది ఉన్నతులుగా ఎదిగారన్నారు. ఎంతో మంది ఈ కళాశాలలో చదివి ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకులుగా, విశ్వవిద్యాలయ ప్రొఫెసర్లుగా ఎదిగి కళాశాల ఖ్యాతిని రాష్ట్రం నలు దిశలా వ్యాపింపచేశారన్నారు. పూర్వ విద్యార్థులందరూ ఇక్కడ కలవడం, ఈ కార్యక్రమంలో తమను ఆహ్వానించడం పూర్వ విద్యార్థులకు ఈ కళాశాల నేర్పించిన వినయాన్ని, క్రమశిక్షణను, నైతిక విలువలను తెలియజేస్తుందన్నారు. తిరుపతి పద్మావతి విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్‌గా పనిచేసిన దావులూరికృష్ణకుమారి రచించిన మాగాణం అనే వ్యాకరణ వర్ణనాత్మక వ్యాసాలను వేదాల వెంకట సీతారామాచార్యులు చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. తరతరాల భాషా విజ్ఞాన ఖని వ్యాకరణమని, భాషకు ఎంతో మంది వ్యాకరణాలు రచించారన్నారు. అయితే దావులూరి




కృష్ణకుమారి రచించిన వర్ణణాత్మక వ్యాసాల ప్రత్యేక వేరని చెప్పారు. విషయ పరిజ్ఞానంలో సంస్కృత వ్యాకరణ విజ్ఞానంలో మెదడుకు మేతపెట్టగలిగేవిధంగా మాగాణం పేరుతో వ్యాసాలను ప్రచురించడం అభినందనీయమన్నారు. గ్రంథకర్త దావులూరి కృష్ణకుమారి మాట్లాడుతూ వ్యాకరణం అనేది భాషల నిర్మాణ రీతులను తెలియజేసే విధంగా ఉండాలన్న తలంపుతో మాగాణం పేరుతో ఈ వ్యాసాలను ప్రచురిచండం జరిగిందన్నారు. మాతృభాషలో వ్యవహరించే వారికి ఈ వ్యాకరణ శాస్త్ర అవగాహన ప్రాథమికంగా కూడా అవసరం ఉంటుందనే ఉద్దేశంతో రచించడం జరిగిందన్నారు. పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశంలో మా గురువులు సీతారామాచార్యులు చేతుల మీదుగా ఆవిష్కరించుకోండం ఆనందంగా ఉందన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పూర్వ విద్యార్థులు ఆత్మీయంగా ఒకరినొకరు పలకరించుకున్నారు. ఆత్మీయతానురాగాలు పంచుకొన్నారు. చిననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొన్నారు. తొలుత పూర్వ విద్యార్థుల చేతుల మీదగా సావనీర్‌ను ఆవిష్కరించుకున్నారు. ఈ కార్యక్రమంలో పిన్నమ్మనేని గాంధీ, వంగిపురపు వీరరాఘవాచారి, సూరా రామారావు, కొత్త పద్మావతి, నారాయణం మురళీధర, దావులూరి రాజేంద్రప్రసాద్, ఆర్టీసి వెంకట్రావు, కలపాల పద్మేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో రథసప్తమి వేడుకలు

**-వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్**

**పొన్నూరు, జనవరి 25,ప్రభాతవార్త:** పాతపొన్నూరులో వేంచేసియున్న శ్రీభద్రావతి సమేత శ్రీ భావనారాయణస్వామి దేవాలయంలో జరిగిన రథసప్తమివేడుకల్లో ఎమ్మెల్యే నరేంద్రకుమార్ పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. రథసప్తమి నాడు స్వామివారిని దర్శించుకొంటే సర్వపాపాలు తొలుగుతాయని, అందరికీ మంచి జరుగుతుందన్నారు. రథసప్తమి నాడు దేవతలు ప్రత్యక్షమై భక్తులు కోరిన కోర్కెలు తీరుస్తారని శాస్త్రాలు చెప్తున్నాయన్నారు. అందులో భాగంగా దేవాలయం శాంతి కళ్యాణం



నిర్వహించారు. భక్తులందరికీ తీర్థప్రసాద గోష్ఠి జరిగింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా కమిటి సభ్యులు ఏర్పాట్లు చేశారు.

# ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత కీలకం : తహశీల్దార్ క్షమారాణి

వట్టిచెరుకూరు, జనవరి 25, ప్రభాతవార్త : ప్రజాస్వామ్య వ్యవస్థ లో ఓటుహక్కు అత్యంత కీలకమని తహసిల్దార్, మండల మెజిస్ట్రేట్ క్షమారాణి అన్నారు.16వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం మండలంలోని చమళ్లమూడి గ్రామంలో ఓటర్ల అవగాహన ర్యాలీ, సీనియర్ ఓటర్లను సత్కరించే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తహసీల్దార్ హాజరై మాట్లాడుతూ.. భారతదేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థను పటిష్టంగా నిర్వహించేందుకు 1950లో భారత ఎన్నికల సంఘాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజలలో ఓటు హక్కుపై అవగాహన పెంపొందించేందుకు 2011 జనవరి 25 నుండి జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని




దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం మండలంలో మొత్తం 38,201మంది ఓటర్లు ఉన్నారని, ఇందులో పురుషులు 18494 మంది, మహిళలు 19707మంది ఓటర్లు ఉన్నారని వివరించారు. మండలంలో మొత్తం 45 పోలింగ్ బూత్ లు ఉన్నాయని, పురుష ఓటర్ల కంటే మహిళా ఓటర్లు 1213 మంది అదనంగా ఉన్నారని చెప్పారు. ప్రపంచ ప్రజాస్వామ్య దేశాలలో భారతదేశ ఎన్నికల ప్రక్రియ అత్యంత పారదర్శకంగా నిర్వహించబడుతోందని, భారత ఎన్నికల సంఘం అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి నిష్పక్షపాతంగా ఎన్నికలను నిర్వహిస్తున్నదని పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాలలో వృద్ధులు, మహిళలు, దివ్యాంగులు సౌకర్యవంతంగా ఓటు హక్కును వినియోగించుకునేలా అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు.18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు తప్పనిసరిగా ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. నూతన ఓటర్ల నమోదు కోసం ఆన్‌లైన్ పోర్టల్స్ ద్వారా సౌకర్యం కల్పించడంతో పాటు, బూత్ లెవల్ అధికారులు ఇంటింటికి వెళ్లి ఓటరు నమోదు ప్రక్రియను చేపడుతున్నారని తెలిపారు. గతంలో సంవత్సరానికి ఒకసారి మాత్రమే నిర్వహించబడిన ఓటరు నమోదు, ప్రస్తుతం ప్రతి ఆరు నెలలకు ఒకసారి నిర్వహిస్తుందని వెల్లడించారు. ఎవరికి ఓటు వేశామన్న విషయం గోప్యంగా ఉంటుందని, ఎన్నికల సంఘం ఈ అంశంలో పారదర్శకతను మరింత పెంచేందుకు నిరంతరం చర్యలు చేపడుతోందని తెలిపారు. భారత దేశానికి స్వాతంత్రం వచ్చిన తరువాత నేటి వరకు ప్రజాస్వామ్య వ్యవస్థ పటిష్టంగా కొనసాగుతున్నదని, దీనికి ప్రధాన కారణం దేశానికి ఉన్న బలమైన రాజ్యాంగం మరియు ప్రజలకు కల్పించిన ఓటుహక్కు అని తెలిపారు. అనంతరం గ్రామానికి చెందిన సీనియర్ ఓటర్లు కోడూరి కోటిరత్నం, కొమ్మాలపాటి లక్ష్మీ నరసమ్మ, కొణిదెల బసవయ్య లను ఘనంగా సత్కరించారు. గ్రామంలోని ప్రధాన వీధుల్లో ఓటర్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు ఎడ్లపల్లి లెనిన్, పంచాయతీ వైస్ ప్రెసిడెంట్ మూల్పూరి రాజేంద్రప్రసాద్, క్లస్టర్ ఇంచార్జ్ అరికపూడి బాలమురళీకృష్ణ, వీఆర్వో పార్వతీశం, బిఎల్‌ఒలు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరూ ఓటు హక్కు పొందండి

**-నియోజకవర్గ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి కంభంపాటి శ్రీనివాస్**

**పొన్నూరు, జనవరి 25,ప్రభాతవార్త:** 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు పొందాలని నియోజకవర్గ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి కంభంపాటి శ్రీనివాస్ కోరారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా




పట్టణంలో భారీ అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఓటు హక్కు పొందిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. తద్వారా ఉన్నత వలువలు కలిగిన నాయకుడిని ఎన్నుకోవాలని, సుపరిపాలన దిశగా అడుగులు వేసే అవకాశం ఉంటుందన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ద్వారానే సరైన నిర్ణయం తీసుకునే అవకాశం ఉంటుందన్నారు. ఓటర్లది నోత్సవం సందర్భంగా నినాదాలు చేస్తూ పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో నుంచి తెలగపాలెం రామమందిరం మీదుగా మునిసిపల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్, మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళరమేష్‌బాబు, డిఇ వెంకయ్య, పట్టణ ప్రణాళికాధికారి రఘురాం, రెవెన్యూ ఆఫీసర్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# చదరంగం ఆటతో ఏకాగ్రత పెంచుకోవచ్చు

**-ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్**

**పొన్నూరు, జనవరి 25,ప్రభాతవార్త:** చిన్ననాటి నుంచే చదరంగం ఆటను ఆటడం ద్వారా ఏకాగ్రతను పెంచుకోవచ్చని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ సూచించారు. స్థానిక లయన్స్‌పాలీ సర్వీస్ సెంటర్‌లో ఆదివారం చెస్ అకాడమీ, లయన్స్‌క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో చదరంగం పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే ధూళిపాళ్ళ మాట్లాడుతూ చిన్నపిల్లలను చిన్నప్పటి నుంచే చెస్ ఆడడం



ద్వారా జా ్రపకశక్తిని పెంచుకోవచ్చన్నారు. తల్లిదండ్రులు కూడా పిల్లలకు చిన్ననాటి నుంచి చెస్‌లో శిక్షణ ఇప్పించాలని సూచించారు. చదరంగం ఆటలో సుమారు 300మంది క్రీడాకారులు పాల్గొన్నారు. చెస్ కోచ్‌లు అయిన జి.మురళీకృష్ణ, షేక్ బాజిబాషాలను ఎమ్మెల్యే సత్కరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు నన్నపనేని రఘునాథ్, ఆకుల సాంబశివరావు, లక్ష్మణరావు, త్రినాథ్‌గుప్త, ఆంజనేయులునాయుడు, నరసింహాచారి, నన్నపనేని మధుకర్ పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణలో భాగస్వాములు అవ్వండి

**పొన్నూరు, జనవరి 25,ప్రభాతవార్త:** 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఈ నెల 26వ తేదీ సాయంత్రం 4గంటలకు నిడుబ్రోలు నుండి



ఐక్యతా ర్యాలీ ప్రారంభమవుతుందన్నారు. ఆరు గంటలకు అమెరికన్ హాస్టిల్ వద్ద కీర్తిశేషులు కంచర్ల జైపాల్‌రావు స్మారక వేదికపై మాల మహాసభ జైభీమ్ సమూహం ఆధ్వర్యంలో రాజ్యాంగ పరిరక్షణ సభ జరుగుతుందని జైభీమ్ సభ్యులు తెలిపారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటూ కుల, మత సామరస్యాన్ని కాపాడుతున్న పొన్నూరు, నిడుబ్రోలు పలువురు పెద్దలకు స్వరణపురి సంఘమిత్ర అవార్డు ప్రధానోత్సవం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జైభీమ్ సభ్యులు కోరారు. సమావేశంలో మాల మహాసభ వ్యవస్థాపకులు మల్లెల వెంకట్రావు, ఎద్దు రత్నరాజు, జంగా రాజేష్, అక్కిదాసు జోసెఫ్, ఎడ్ల వందనం, చల్లపల్లి ఆనంద్, వేముల బాబు డానియేల్ పాల్గొన్నారు.

# గుంటూరు జిల్లా సంగీత కళాకారుల సంఘం 14వ వార్షిక వేడుకలు

**గుంటూరుకల్చరల్,జనవరి25,ప్రభాతవార్త :** స్థానిక అమరావతిరోడ్డు ,అన్నదాన సమాజం ఆడిటోరియం వేదికగా గుంటూరు జిల్లా సంగీత కళాకారులు సంఘం 14వ వార్షిక వేడుకలు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ముద్దు వెంకటస్వామి ఆధ్వర్యంలో కందుకూరి రవి బృందం చే అనురాగం విరిసేనా సంగీత విభావరి జరిగింది. కార్యక్రమంలో ప్రత్యేకంగా పి.సుశీల సినీ గీతాలను మరియు ఘంటసాల సినీ గీతాలతోపాటు అనేక సినీ గీతాల తెలుగు సినీ సంగీత విభావరిఉత్సాహంగా సాగింది. గాయనీ గాయకులు సుధీర్, మల్లేశ్వరరావు,



గాయత్రి, సౌజన్య, సుభాషిణి శ్రావ్యంగా సినీ గీతాలను ఆలాపించి అభిమానులను అలరించారు. వీరికి కీబోర్డుపై కె.రవిబాబు, తబలపై పి.బాలాజీ, ఎస్.వెంకట్ ప్యాడ్స్‌పై ఏ.రమణ చక్కటి వాయిద్య సహకారం అందించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు ముఖ్యఅతిథిగా సంస్థ సహా కార్యదర్శి డి.బి.బాలస్వామి సభా సదులను ఆహ్వానించారు. తొలుత అధ్యక్షులు ముద్దువెంకటస్వామి సంస్థ నివేదికను సమర్పించారు. అనంతరం సన్మాన గ్రహీతలు సాంస్కృతిక సంగీత కళావేదిక వ్యవస్థాపక అధ్యక్షులు మిరియాల ప్రసాదరావు, విశ్రాంత డిపో మేనేజర్ వి.ఎస్.ఎస్.మల్లేశ్వరరావు లను అతిథులు మిర్యాల గోపి కుమార్, జాస్తి వీరాంజనేయులు, బండ్ల మూడి గాంధీ, మేకల రవీంద్రబాబు, పలువురు పుర ప్రముఖులు, సంస్థవారు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో అనేక మంది అతిథులు, సన్నిహితులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

**-ముగ్గుల పోటీలో విజేతలకు బహుమతులు -ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి**

**కొల్లిపర, జనవరి 25, ప్రభాతవార్త:** మండల రెవెన్యూ కార్యాలయంలో ఆదివారం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డ్వాక్రా మహిళలకు ముగ్గుల



పోటీలు నిర్వహించారు. ఓటర్లతో ప్రతిజ్ఞా కార్యక్రమం జరిగింది. ముగ్గుల పోటీలలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొనటం విశేషం. ఈ పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విజేతలకు మండల తహశీల్దార్ సిద్ధార్థ, ఎస్‌వో మనోహర్‌రెడ్డి బహుమతులను అందజేశారు. ముగ్గుల పోటీలలో పాల్గొన్న ప్రతి మహిళకు ప్రోత్సాహక బహుమతులను పంపిణీ చేశారు. ప్రజలను ఉద్దేశించి కొల్లిపర మండల తహశీల్దార్ సిద్ధార్ధ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఓటు హక్కును విధిగా వినియోగించు కోవాలన్నారు. ఓటు హక్కు గురించి అందరికీ తెలిసే విధంగా డ్వాక్రా మహిళలు తెలియ జేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ వంశీకృష్ణ, విఆర్‌వోలు పాల్గొన్నారు.

# ఆర్‌విఆర్‌జెసి ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలు

**గుంటూరు విద్య, జనవరి 25, ప్రభాతవార్త:** ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో ఓటు హక్కు కీలకమని , ప్రతి పౌరుడు తన ఓటు హక్కును బాధ్యతగా నాయకత్వాన్ని ఎన్నుకునే దిశగా ఆలోచించాలని, ఓటు వేయడం కేవలం హక్కు మాత్రమే కాదని, దేశ భవిష్యత్తును నిర్దేశించే గొప్ప బాధ్యత అని కళాశాల అధ్యక్షులు డా.



రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు శ్రీ జాగర్లమూడి మురళీమోహన్, డా. జగదీష్ కె. మద్దినేని పేర్కొన్నారు .విద్యార్థులు చదువుతో పాటు దేశ పౌరులుగా తమ బాధ్యతలను గుర్తించి, ప్రజాస్వామ్య పరిరక్షణకు కృషి చేయాలని కళాశాల సెక్రటరీ కరెస్పాండెంట్ శ్రీ రాయపాటి గోపాల కృష్ణ, ట్రెజరర్ డా. కొండబోలు కృష్ణ ప్రసాద్ సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. కొల్లా శ్రీనివాస్, కళాశాల అకడమిక్ అండ్ ఆర్ డి డైరెక్టర్ డా. కె. రవీంద్ర, కళాశాల డైరెక్టర్ ఫైనాన్స్ అడ్మినిస్ట్రేషన్ డా. ఎన్. వి. శ్రీనివాస రావు, కళాశాల ఎన్.ఎస్.ఎస్ విభాగాల ప్రోగ్రాం ఆఫీసర్లు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. వినియోగించుకోవాలని మద్రాస్ యూనివర్సిటీ ప్రొఫెసర్, పొలిటికల్ సైంటిస్ట్, జి . కోటేశ్వర ప్రసాద్ పేర్కున్నారు. స్థానిక చౌడవరంలోని ఆర్.వి.ఆర్ జె.సి. ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ఓటు యొక్క ప్రాముఖ్యతను, ఓటు నమోదు ప్రక్రియను విద్యార్థులకు వివరించారు .సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత ప్రజాస్వామ్యానికి ఓటే పునాది అని, యువత ఓటు ప్రాముఖ్యతను అవగాహన చేసుకొని ఎన్నికల ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో ఓటు ప్రతిజ్ఞ చేయించారు. యువత ఓటు విలువను తెలుసుకుని, మంచి

# మున్సిపల్ ఉపాధ్యాయులకు పిఎఫ్ సౌకర్యం కల్పించాలి

**నోబెల్ టీచర్స్ అసోసియేషన్**

**గుంటూరు విద్య, జనవరి 25, ప్రభాతవార్త:** గుంటూరు కృష్ణా జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ ని మున్సిపల్ ఉపాధ్యాయుల పిఎఫ్ సమస్యపై కలిసి ప్రభుత్వానికి ప్రాతినిధ్యం చేయమని విన్నవించటం జరిగింది. పిఎఫ్ అనేది ప్రభుత్వ మరియు ప్రైవేటు రంగంలో ప్రతి ఉద్యోగికి తప్పనిసరిగా ఉండాలి అని, గత ప్రభుత్వ హయాంలో 2022 నుండి రాష్ట్రంలో మున్సిపల్ ఉపాధ్యాయులను స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ పర్యవేక్షణ కిందకు తీసుకొని వచ్చిన తర్వాత నుండి పిఎఫ్ ఎకౌంట్లు లేక మున్సిపల్ ఉపాధ్యాయులు తీవ్ర



ఇబ్బందులకు గురవుతున్నారని, ప్రభుత్వం చాలా సందర్భాలలో బకాయిలను పిఎఫ్ అకౌంట్లకు జమ చేస్తుందని, మున్సిపల్ ఉపాధ్యాయులకు పిఎఫ్ సౌకర్యం లేకపోవడం వల్ల త్రిశంకు స్వర్గంలో ఉన్నారని, తక్షణమే ఈ సమస్యను పరిష్కరించాలని నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి హైమారావు నేతృత్వంలోని మున్సిపల్ ఉపాధ్యాయ నాయకులు గౌరవ ఎమ్మెల్సీ గారికి సమస్య తీవ్రతను తెలియపరచటం జరిగింది. దీనికి స్పందించిన గౌరవ ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ వీలైనంత త్వరగా ఈ సమస్యకు పరిష్కారం కనుగొనేందుకు మున్సిపల్‌శాఖ మంత్రి నారాయణకి, విద్యా మరియు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబు కి ఈ విషయాన్ని తెలియపరచి ప్రభుత్వ పక్షాన వెంటనే ఈ సమస్య పరిష్కారం అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి షేక్ అబ్దుల్ ఖలీల్, గుంటూరు జిల్లా అధ్యక్షులు పిసాయివిశ్వనాథ్, అసోసియేట్ అధ్యక్షులు పి లలితబాబు, ఉపాధ్యక్షులు ఏవి కృష్ణారావు, గుంటూరు నగర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కెవి రాఘవులు, టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ బిఎల్‌ఓ అవార్డు అందుకుంటున్న శ్రీనివాస్ చల్లా

వట్టిచెరుకూరు, జనవరి 25, ప్రభాతవార్త: మండలంలోని గారపాడు సచివాలయంలో వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ గా చల్లా శ్రీనివాస్ విధులు నిర్వర్తిస్తూ రాష్ట్రస్థాయి ఉత్తమ బూత్ లెవల్ అధికారిగా (బిఎల్‌ఒ) అవార్డు సచివాలయ వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ చల్లా శ్రీనివాస్ కి అవార్డు లభించిందని తెలియజేశారు. మండలంలోని గారపాడు సచివాలయంలో వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ గా మరియు బూత్ లెవెల్ ఆఫీసర్ గా శ్రీనివాస్




అందుకున్నారని తహసీల్దార్ క్షమారాణి ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ గారపాడు పోలింగ్ బూత్ నంబర్ 127లో చల్లా శ్రీనివాస్ బిఎల్‌ఒ గా విధులు నిర్వహిస్తూ 97.5శాతం స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ పూర్తి చేసినట్లు తెలిపారు. 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో 2025 సంవత్సరానికి గాను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయనంద్ చేతులమీదుగా రాష్ట్రస్థాయి ఉత్తమ బిఎల్‌ఓ గా అవార్డును అందుకున్నారని చెప్పారు. క్రియాశీలకంగా పనిచేయడంతో విధులు నిర్వహిస్తున్నారని చెప్పారు. విధుల్లో అత్యుత్తమ పనితీరును కనపర్చినందులకు గాను ఈ అవార్డు లభించిందని తెలియజేశారు. ఓటర్ల నమోదు, జాబితా రూపకల్పన, విధుల్లో అంకితభావానికి ఈ గుర్తింపు దక్కిందని, ఎవడు రావడానికి ఎలాంటి రికమండేషన్లు, పైరవులు లేవని కేవలం అంకితభావంతో పని చేసినందుకు గాను అధికారులు రాష్ట్రస్థాయి బిఎల్‌ఒ అవార్డుకు ఎంపిక చేసినట్లు పురస్కార గ్రహీత చల్లా శ్రీనివాస్ తెలిపారు. రాష్ట్రస్థాయి బిఎల్‌ఒ అవార్డు అందుకున్న శ్రీనివాస్‌కు మండల స్థాయి అధికారులు, రెవెన్యూ, సచివాలయ సిబ్బంది, తోటి బిఎల్వోలు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# అవగాహన సంస్థకు మెనిశెట్టి సాంబశివరావు రూ.50వేల విరాళం అందజేత

గుంటూరు కల్చరల్,జనవరి 25,ప్రభాతవార్త : అవగాహన సంస్థకు మహాత్ముని మైక్‌గా పేరొందిన ప్రముఖ గాంధేయవాది, విశ్రాంత అధ్యాపకులు మెనిశెట్టి సాంబశివరావు కార్యక్రమాల నిర్వహణకు రూ.50వేలు విరాళం అందజేశారు. స్థానిక కొత్తపేటలోని ఆయన స్వగృహంలో జరిగిన కార్యక్రమంలో మెనిశెట్టి సాంబశివరావు మాట్లాడుతూ గత 34సంవత్సరాలుగా నిర్విరామంగా, నిరాటంకంగా



ప్రజాచైతన్య కార్యక్రమాలను నిర్వహిస్తున్న అవగాహన సంస్థకు తన భార్య దివంగత మెనిశెట్టి లక్ష్మీ సామ్రాజ్యం పేరిట రూ.50వేలు అందజేస్తున్నానన్నారు. ప్రతిఫలాపేక్ష లేకుండా ప్రజలకు సేవలందిస్తున్న అవగాహన లాంటి స్వచ్ఛంద సంస్థకు తోడ్పాడు నివ్వాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ సందర్భంగా అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ గత 25సంవత్సరాలుగా అవగాహన సంస్థ సభ్యుడిగా కొనసాగుతున్న గాంధీయవాది మెనిశెట్టి సాంబశివరావు అనారోగ్యంతో ఉండి కూడా అవగాహన సంస్థకు ఈ విధంగా సాయం అందించడం గొప్ప విషయమన్నారు. మహాత్ముని మైక్‌గా గుంటూరు వాసులకు చిరపరిచితుడైన మెనిశెట్టి సాంబశివరావు గాంధాయభావాలు, సిద్ధాంతాల ప్రచారం కోసం ఎన్నో కార్యక్రమాలు నిర్వహించి అందరిమన్ననలు పొందారన్నారు. కార్యక్రమంలో అవగాహన సంస్థ సభ్యులు కె.సాంబయ్య, ఎస్.సదాశివం లు పాల్గొన్నారు.

# తెలుగు వ్యవహారిక భాషోద్యామానికి తన జీవితాన్ని అంకితం చేసిన గిడుగు రామ్మూర్తి

**గుంటూరు కల్చరల్, జనవరి 25,ప్రభాతవార్త :** గ్రాంధికంలో ఉన్న వచనాన్ని తెలుగువాడుక భాషలోనికి తీసుకొచ్చిన గిడుగు రామ్మూర్తి ఒకప్పుడు పండితులకు మాత్రమే పరిమితమైన సాహిత్యాన్ని సామాన్యులకు సైతం అర్థం చేసుకునే స్థాయికి తీసుకొచ్చారని ఆయన వర్ధంతి కార్యక్రమంలో అవగాహన మనమూ పాడుదాం రండి బృందసభ్యులు, తెలుగు భాషాభిమానులు నివాళులర్పించారు. స్థానిక అరండల్‌పేటలోని సంస్థ కార్యాలయంలో తెలుగు వ్యవహారిక భాషోద్యమ పితామహుడు గిడుగు రామ్మూర్తి వర్ధంతి కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో సీమాంధ్ర మేధావుల ఫోరం కన్వీనర్ పి.ఎస్.మూర్తి మాట్లాడుతూ వ్యవహారిక భాషోద్యమానికి గొడుగు పట్టిన గిడుగు బహుభాషా శాస్త్రవేత్త, చరిత్రకారుడు కూడా అన్నారు. గాయని యార్లగడ్డ లక్ష్మీ మాట్లాడుతూ గిడుగు రామ్మూర్తి వ్యవహారిక భాషోద్యమం కోసం, సవర గిరిజనుల సముద్ధరణ కోసం జీవితం అంకితం చేశాడన్నారు.

# నేడు అవగాహనలో రిపబ్లిక్ డే వేడుకలు

గుంటూరు కల్చరల్,జనవరి 25,ప్రభాతవార్త : అవగాహన సంస్థ ఆధ్వర్యంలో 77వ రిపబ్లిక్ డే వేడుకలు జనవరి 26వ తేది సోమవారం ఉదయం 9గంటలకు సంస్థ కార్యాలయంలో జరుగుతుందని సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తెలిపారు. అవగాహన సంస్థ కార్యాలయంలో జాతీయ జెండాను విద్యావేత్త ఇ.చంద్రయ్య ఆవిష్కరిస్తారు. కార్యక్రమంలో సంస్థ సీనియర్ సభ్యుల సందేశాలు, దేశభక్తి గీతాలాపన, 80సంవత్సరాలు నిండిన ఇద్దరు సీనియర్ సిటిజన్స్‌కు సత్కారం, తదితర కార్యక్రమాలు ఉంటాయన్నారు. రాజ్యాంగం--సక్రమ అమలు--ప్రజా చైతన్యం అన్న అంశంపై చర్చా కార్యక్రమం నిర్వహించబడుతుంది.

# ఘనంగా ఏజెంట్స్ వృత్తి పరిరక్షణ దినోత్సవం

**గుంటూరు విద్య జనవరి 24 ప్రభాతవార్త :** ఎల్ ఐ సి ఏజెంట్స్ వృత్తి పరిరక్షణ దినోత్సవం గుంటూరు అరండల్ పేటలోని ఆర్య సమాజం సమావేశ మందిరంలో అత్యంత ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆల్ ఇండియా సెక్రెటరీ జనరల్ బి. మార్కండేయులు హాజరయ్యారు. డివి రవికుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మార్కండేయులు మాట్లాడుతూ ఏజెంట్ల న్యాయపరమైన హక్కుల సాధన కొరకు లియాఫీ కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఇంకా మనం సాధించుకోవలసిన డిమాండ్స్ ఉన్నాయని పేర్కొన్నారు. ఏజెంట్స్ కు కమిషన్ పెంచాల్సిన అవసరం ఉందని, పాలసీదారులకు బోనస్ పెంచాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఏజెంట్లకు పిఎఫ్ ఫెసిలిటీ వర్తింప చేయాలని, పాలసీ లోన్ పై రేట్ ఆఫ్ ఇంట్రెస్ట్ తగ్గించాలని, కూడా ఈ సందర్భంగా ఆయన ఎల్ఐసి యాజమాన్యాన్ని కోరారు. తోకల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఏజెంట్స్ అందరూ కూడా ఐక్యతగా ఉన్నప్పుడే హక్కులు సాధించుకోగమని పేర్కొన్నారు. కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా ఆల్ ఇండియా లియాఫీ నాయకులు కే. వేణుగోపాల్ రెడ్డి, పి. నాగేశ్వరరావు , ఎన్. కే. షా, లు




హాజరు కాగా గౌరవ అతిథులుగా . ఎన్ వెంకటేశ్వరరావు, ఎస్. రాంబాబు, ఏ. రవీంద్రారెడ్డి, పి. జగన్నాథం, ఎస్ రఘు, ఎం. రామచంద్ర రావు లు హాజరయ్యారు. అతిథులుగా ఎస్.కె అలీ మియా, పి . భావనారాయణ, కే. శ్రీనివాసరెడ్డి, కే. మారుతి, ఏఎస్ఎన్ మల్లికార్జున్ రావు, వివి రాఘవయ్య, వైవి సుబ్బారావు, జి. ప్రభాకర్ రావు, పి. సుబ్బారావు, తదితరులు హాజరై ఎల్ఐసి ఏజెంట్స్ యొక్క సమస్యలపై సాధించాల్సిన అంశాలపై మాట్లాడారు.6 88 బ్రాంచ్ సెక్రటరీ టి. రామకృష్ణ, 6 99 బ్రాంచ్ సెక్రటరీ కె. రాజబాబు ,సిఏబి 706 బ్రాంచ్ సెక్రటరీ ఎస్. జగదీష్ , గుంటూరు పరిశుద్ధ రావు తదితరులు హాజరయ్యారు. లంచ్ స్పాన్సర్ చేసిన ఆదిత్య మెడికవర్ హాస్పిటల్ వారిని ఈ సందర్భంగా ప్రత్యేక అభినందనలు తెలిపారు. సమావేశంలో యూనియన్ నాయకులు పలు కీలకమైన అంశాలపై తీర్మానాలు చేసి ఆమోదించారు.

